
**అధ్యక్షులు**
**డీటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్**
ప్రథమ అధ్యక్షత్వములో
రెండవ సలహాదారులు



# అన్ని కాలాలకు పరిశుద్ధులు

ప్రపంచంలో ఒక ప్రాంతము పట్ల నాకు బాల్యపు జ్ఞాపకాలు కలవు, సంవత్సరములో మారే కాలాలకు అవి ఒక చిత్రపు పోస్టుకార్డు వలే ఉపయోగపడగలవు. గతించే ప్రతినెల మహిమకరముగాను, అద్భుతముగాను ఉండేది. ఒక పరిపూర్ణ శీతాకాల దినమున, స్వచ్ఛమైన మంచు, పర్వతాలను నగర వీధులను కప్పివేసింది. శుభ్రముచేసే వర్షాలను, హరితవర్ణ-జీవ విస్ఫోటనమును వసంతకాలము తెచ్చింది. వేసవికాలపు సోమరియైన ఆకాశము కాంతివంతమైన సూర్యుని జ్వాలకు ఆహ్లాదకరమైన చిత్రములు వేయు నీలివర్ణ వస్త్రమువలె ఉపయోగపడింది. అద్భుతమైన శరత్కాలము ప్రకృతిని ప్రకాశవంతమైన నారింజ, పసుపు మరియు ఎరుపు రంగులలోకి మార్చివేసింది. బాలునిగా నేను ప్రతి కాలాన్ని ఇష్టపడ్డాను మరియు నేటికి ప్రతి దానియొక్క స్వభావాన్ని, ప్రత్యేకతను ఇష్టపడతాను.

మన జీవితాలలో కూడ మనం కాలాలను కలిగియుంటాము. కొన్ని వెచ్చగాను, ఆహ్లాదకరంగాను ఉంటాయి. కొన్ని అలా ఉండవు. మన జీవితాలలో కొన్ని దినాలు క్యాలండరులో ఉండే అందమైన చిత్రములవలె ఉంటాయి. ఐనప్పటికి వేదనను కలిగించి, మన జీవితాలలో తీవ్ర విచారకర భావనలను, ఆగ్రహమును, వైరమును కలిగించు దినములు, పరిస్థితులు కలవు.

పరిపూర్ణమైన కాలాల యొక్క దినాలతో మాత్రమే నిండియుండు ప్రదేశములో నివాసమును ఏర్పాటుచేసుకొని, వాటి మధ్యలో వచ్చే ఇష్టములేని సమయాలను తప్పించుకొంటే బాగుంటుందని ఎప్పుడో ఒకప్పుడు మనమందరము అనుకొని ఉంటామని నేను ఖచ్చితముగా చెప్పగలను.

కాని అది సాధ్యముకాదు. అది కోరదగినది కాదు.

నా స్వంత జీవితాన్ని నేను పరీక్షించి చూడగా, తుఫానుతో కూడిన కాలాల గుండా నేను వెళ్తున్నప్పుడు అనేక సార్లు గొప్ప అభివృద్ధి నాకు కలుగుట స్పష్టమైంది.

ఆయన పిల్లలు వారు నియమించబడిన వ్యక్తులుగా అభివృద్ధి చెందాలంటే మర్త్యత్వములో వారి తాత్కాలిక నివాస సమయంలో దుర్దశ కాలాలను అనుభవించాలని సర్వజ్ఞానియైన మన పరలోక తండ్రికి తెలుసు. మోర్మన్ గ్రంథ ప్రవక్తయైన లీహై, వ్యతిరేకత లేకుండా, "నీతి జరిగించబడదు" (2 నీఫై 2:11) అని చెప్పారు. వాస్తవానికి, జీవితము యొక్క చేదు దాని యొక్క తీపిని మనం గుర్తించి, వ్యత్యాసమును గ్రహించి, ప్రశంసించుటకు అనుమతించును (సి మరియు ని 29:39; మోషే 6:55 చూడుము).

అధ్యక్షులు బ్రిగం యంగ్ ఈ విధంగా తెలియజేసారు: "మహిమ, అమర్త్యత్వము మరియు నిత్య జీవపు కిరీటములు ధరింపచేయబడిన వివేకవంతులందరు వారి మహిమను, మహోన్నతస్థితిని పొందుటకు వివేకవంతుల కొరకు వెళ్ళుటకు నియమించబడిన ప్రతి కఠినపరీక్ష గుండా తప్పక వెళ్ళవలెను. మర్త్యులకు రాగల ప్రతి విపత్తు . . . వారిని ప్రభువు సన్నిధిని ఆనందించుటకు సిద్ధపరచుటకు సహించబడును. . . . మీరు పొందిన ప్రతి శ్రమ, అనుభవము మీ రక్షణకు తప్పక అవసరము."[1]

దుర్దశ కాలాలను మనం అనుభవిస్తామా లేదా అన్నది ప్రశ్న కాదు కాని తుఫానులను మనం ఏవిధంగా తట్టుకుంటామో అన్నదే ప్రశ్న. నిరంతరము మారుచున్న కాలాలలో మనకున్న గొప్ప అవకాశమేమనగా దేవుని యొక్క నమ్మకమైన వాక్యాన్ని పట్టుకొనియుండుట ఎందుకంటే ఆయన ఉపదేశము

జీవితపు అలజడులను తట్టుకొనుటకు మాత్రమే కాక వాటిని దాటివెళ్ళుటకు నడిపించుటకు రూపించబడినది. మన పరలోక తండ్రి తన ప్రవక్తల ద్వారా తన వాక్యమును ఇచ్చెను- కష్టమైన కాలాల యొక్క సవాళ్ళనుండి చెప్పనలవికాని సంతోషము మరియు అద్భుతమైన వెలుగుతో కూడిన నిత్యజీవమువైపునకు నడిపించుటకు రూపించబడిన అమూల్యమైన జ్ఞానము. మనం సంఘర్షణను అనుభవించవలసినప్పటికి, సత్యాన్ని, నీతిని పట్టుకొనియుండుటకు బలాన్ని, ధైర్యాన్ని, న్యాయబుద్ధిని వృద్ధిచేసుకొనుట జీవితపు అనుభవము యొక్క ఒక ముఖ్య భాగము.

బాప్తీస్మపు నీటిలో ప్రవేశించి, పరిశుద్ధాత్మ వరమును పొందిన వారు తమ పాదాలను శిష్యత్వపు మార్గములో నిలిపారు మరియు మన రక్షకుని అడుగుజాడలను నమ్మకముగా, నిలకడగా వెంబడించుటకు బాధ్యత పొందారు.

"చెడ్డవారిమీదను, మంచివారిమీదను" సూర్యుడు ఉదయించును మరియు "నీతిమంతుల మీదను అనీతిమంతుల మీదను వర్షము కురియును" అని రక్షకుడు బోధించెను (మత్తయి 5:45). జీవితంలో కష్టతరమైన, అన్యాయపు సంఘటనలు ఎందుకు జరుగుతాయో కొన్నిసార్లు మనకు అర్థం కాదు. కాని క్రీస్తు యొక్క అనుచరులుగా, మనం "శ్రద్ధతో వెదకి, ఎల్లప్పుడు ప్రార్థించి మరియు నమ్మకముతో ఉన్నయెడల. . . . మనం యథార్థముగా నడచుకొనిన యెడల సమస్తము (మన) మంచికి పనిచేయును" అని మనం నమ్ముతాము (సి మరియు ని 90:24; వివరణ చేర్చబడింది).

ఆయన సంఘ సభ్యులుగా, పరిశుద్ధులుగా అన్ని కాలాలలో, అన్ని వాతావరణాలలో సంతోషంగాను, ఇష్టపూర్వకముగాను సేవ చేస్తాము. ఆవిధంగా మనం చేసినట్లైతే , మన హృదయాలు పరిశుద్ధమైన ప్రేమతో, స్వస్థపరచబడిన నిరీక్షణతో మరియు పరలోకపు దాతృత్వముతో నింపబడతాయి.

ఇంకా, మనం అన్ని కాలాలు-ఆహ్లాదకరమైనవి మరియు బాధాకరమైనవి రెండింటిగుండా వెళ్లవలసి వస్తుంది. కాని ఏ కాలం ఐనప్పటికి, యేసు క్రీస్తు యొక్క అనుచరులుగా, మనము ఆయన వెలుగువైపునకు నడచినప్పుడు మన నిరీక్షణను ఆయనపైన ఉంచుతాము.

క్లుప్తంగా, మనం దేవుని పరిశుద్ధులము, ఆయను నుండి నేర్చుకొనుటకు, ఆయనను ప్రేమించుటకు, మన పొరుగువారిని ప్రేమించుటకు తీర్మానించాము. శిష్యత్వపు దీవెనకరమైన మార్గముపైన మనం యాత్రికులము, మరియు మన పరలోక లక్ష్యము వైపుకు మనం స్థిరముగా నడుస్తాము.

కాబట్టి, వసంతకాలంలో, వేసవికాలంలో, శరత్కాలములో మనం పరిశుద్ధులుగా ఉందాము. అన్నికాలాలలో మనం పరిశుద్ధులుగా ఉందాము.

**వివరణ**

1. *Teachings of Presidents of the Church: Brigham Young* (1997), 261–62.

### ఈ సందేశమునుండి బోధన

ప్రథమ అధ్యక్షత్వము ఇలా బోధించారు, "కీర్తనలు పాడుట ద్వారా గొప్ప ప్రసంగాలలో కొన్ని బోధించబడతాయి" (కీర్తనలు, ix ). ఈ సందేశమును మీరు చర్చించినప్పుడు, మీరు బోధించువారితో ఈ కీర్తనలలో ఒకటి లేదా దుర్దశను సహించుటను గురించి మరొక కీర్తనను పాడుటకు పరిగణించండి: "పునాది ఎంత బలమైనది" (సం. 85); "ప్రభువు నా కాపరి" (సం. 108); లేదా "అందరం ముందుకు సాగెదం" (సం. 243). మీరు ప్రేరేపించబడితే, మీ జీవితంలో తుఫాను కాలము ఒక దీవెనగా మారిన సందర్భాన్ని పంచుకోండి.

## యువత

# నా వేదనను నేను విడిచిపెట్టగలిగాను

**జువాన్ జూ చేత**

నా స్నేహితులైన సహోదరుడు షెన్, అతని భార్య మా వార్డులో బాప్తీస్మము తీసుకున్నప్పుడు, నేను మిక్కిలి సంతోషించాను. వారు బాప్తీస్మము తీసుకున్న ఒక సంవత్సరం తరువాత దేవాలయంలో ముద్రించబడ్డారు మరియు వారు సంఘములో చేరకముందు మరణించిన వారి కుమారుడు వారితో ముద్రించబడెను. షెన్ కుటుంబము సువార్తలో అభివృద్ధి చెందుటను చూడడం చాలా అద్భుతం.

ఆ మరుసటి సంవత్సరం సహోదరుడు షెన్ ఒక కారు ప్రమాదంలో చనిపోయెను. ప్రమాదం తరువాత, అతని మరణం ఎల్లప్పుడు నా మదిలోనే ఉన్నట్లు అనిపించేది మరియు తరచు నా కలలను కలవరపరచేది. నేను కన్నీళ్ళతో నిద్రలేచి మళ్ళీ మళ్ళీ ప్రశ్నించేదాన్ని, "ఎందుకు? ప్రభువు ఎందుకు ఇటువంటి దుర్ఘటనను అనుమతిస్తారు? ఈ అందమైన కుటుంబానికి ఇటువంటి సంఘటన ఎందుకు జరగాలి?" ఒక రోజు నేను ఈ ప్రశ్నలతో సతమతమౌతున్నప్పుడు, నేనొక పాత్య పుస్తకమును తీసుకొని అధ్యక్షులు స్పెన్సర్ డబ్ల్యూ. కింబల్ (1895-1985) చెప్పిన ఈ మాటలను చదివాను:

“మర్త్యత్వమును మనుగడ యొక్క సమస్తముగా మనం చూసినయెడల, బాధ, దుఃఖము, పరాజయము మరియు స్వల్ప జీవితము విపత్తుగా మారుతుంది. కాని జీవితమును నిత్యమైనదిగా సుదూరంగా గత పూర్వమర్త్యజీవితములోనికి మరియు అక్కడనుండి మరణము తరువాత నిత్య భవిష్యత్తులోనికి వ్యాపించిన దానిగా చూసిన యెడల, జరుగుచున్నవన్నీ సరైన కోణముతో చూడగలుగుతాము. . . .

“మన బలాన్ని పరీక్షించుటకు శోధనలకు, మనం సహనాన్ని నేర్చుకొనుటకు వ్యాధికి, మనం అమర్త్యత్వమును పొంది, మహిమపరచబడుటకు మరణానికి గురౌతాము కదా?”[1]

ఆ గడియలో, నా దుఃఖాన్ని విడిచిపెట్టాలని, వాగ్దానము చేయబడిన, సాధ్యమైన భవిష్యత్తువైపునకు చూడాలని నిర్ణయించుకున్నాను. నా మనోనేత్రములో సహోదరుడు షెన్ సంతోషంగా తన కుటుంబముతో తిరిగి కలుసుకొనుటను చూసాను. ఆ దృశ్యము నాకు శాంతిని కలుగజేసింది. దుర్దశలను ఎదుర్కొనుటకు పరలోకతండ్రి మనకు జ్ఞానాన్ని ఇస్తారని నేనెరుగుదును.

**వివరణ**

1. *Teachings of Presidents of the Church: Spencer W. Kimball* (2006), 15.

## సేవ

# అన్ని కాలాలలో సేవచేయుట

“అన్ని వాతావరణాలలో, అన్ని కాలాలలో సంతోషంగా, ఇష్టంగా సేవచెయ్యండి” అని అధ్యక్షులు ఉక్‌డార్ఫ్ బోధించుచున్నారు. శీతాకాలంలో మీరు ఇతరులకు సేవచేయగల కొన్ని మార్గాలేమిటి? వసంతకాలంలో మీరు ఇతరులకు సేవచేయగల మార్గాలేమిటి? వేసవికాలము, శరత్కాలముల మాటేమిటి? ప్రతి కాలానికి మీ ఉపాయాలను వ్రాయండి. ఈ నెలలో మీ ఉపాయాలలో ఒకదానిని ఆచరణలో పెట్టుటకు మీరు ప్రయత్నించవచ్చు!

© 2013 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/12. అనువాద ఆమోదము: 6/12. Translation of *First Presidency Message, August 2013* యొక్క అనువాదము. Telugu. 10669 421

దర్శించి బోధించు సందేశము, సెప్టెంబర్ 2013

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

# స్వయంశక్తి

*ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదువుము, మరియు మీరు దర్శించు సహోదరీలతో తగిన విధంగా దీనిని చర్చించుము. మీ సహోదరీలను బలపరచుటలో సహాయపడేందుకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేసేందుకు ప్రశ్నలను ఉపయోగించుము. అధిక సమాచారము కొరకు reliefsociety.lds.org వెళ్ళండి.*

స్వయంశక్తి అనగా మన యొక్క మరియు మన కుటుంబాల యొక్క ఆత్మీయ మరియు భౌతిక శ్రేయస్సు కొరకు సమకూర్చుటకు చేయు ప్రయత్నము, నిబద్ధత మరియు సామర్ధ్యము.[1]

మన గృహాలలోను, సమాజాలలోను స్వయంశక్తి సూత్రాలను అన్వయించుకున్నప్పుడు, బీదవారు మరియు అవసరతలో ఉన్నవారిని సంరక్షించుటకు మరియు ఇతరులు స్వయంశక్తిగలవారై తద్వారా వారు దుర్దశ సమయాలను సహించగలవారగుటలో సహాయపడుటకు మనకు అనేక అవకాశాలు కలవు.

ఆత్మీయంగా మరియు లౌకికంగా స్వయంశక్తిగల వారగుటకు మన కర్తృత్వమును ఉపయోగించుటకు మనం ఆధిక్యతను, బాధ్యతను కలిగియున్నాము. మన ఆత్మీయ స్వయంశక్తి మరియు పరలోకపు తండ్రిపైన మన ఆధారపడియుండుటను గురించి ప్రస్తావిస్తు పన్నెండుమంది అపొస్తలుల కోరమునకు చెందిన ఎల్డర్ రాబర్ట్ డి. హేల్స్ ఇలా బోధించారు: "మనం ప్రార్ధనాపూర్వకంగా మన నిబంధనలను పాటించినప్పుడు అనగా-సంస్కారమును యోగ్యతతో పాలుపంచుకొన్నప్పుడు, దేవాలయపు సిఫార్సుకు యోగ్యతగా ఉన్నప్పుడు మరియు ఇతరులకు సేవచేయుటకు త్యాగము చేస్తున్నప్పుడు మనం పరివర్తన చెంది ఆత్మీయంగా స్వయంశక్తిగల వారమౌతాము."[2]

మనం లౌకికంగా స్వయంశక్తిగల వారిగా అవ్వాలని ఎల్డర్ హేల్స్ ఉపదేశించారు, "కాలేజి విద్య లేదా వృత్తి విద్యను పొందుట, పనిచేయుటను నేర్చుకొనుట, మన ఆదాయములోనే జీవించుట వాటిలో కలవు. అప్పు చేయకుండుట మరియు ఇప్పుడు డబ్బును దాచుకొనుట ద్వారా రాబోయే సంవత్సరాలలో పూర్తికాల సంఘ సేవను చేయుటకు సిద్ధపడతాము. భౌతిక మరియు ఆత్మీయ స్వయంశక్తి యొక్క ఉద్దేశమేమనగా అవసరతలో ఉన్నవారిని లేవనెత్తగలుగునట్లు మనల్ని మనం ఉన్నత స్థానంలో ఉంచుకొనుట."[3]

### లేఖనాలనుండి

మత్తయి 25:1–13; 1 తిమోతి 5:8; ఆల్మా 34:27–28; సిద్ధాంతము మరియు నిబంధనలు 44:6; 58:26–29; 88:118

### మన చరిత్రనుండి

వేరుగా ఎడారిగా ఉన్న సాల్ట్ లేక్ లోయలో కడవరి-దిన పరిశుద్ధులు కూడివచ్చిన తరువాత, వారు వర్ధిల్లి, శాశ్వత గృహాలను ఏర్పాటు చేసుకోవాలని అధ్యక్షులు బ్రిగం యంగ్ కోరారు. దీని అర్ధం పరిశుద్ధులను స్వయంశక్తి గలవారిగా చేయు నైపుణ్యములను నేర్చుకొనవలసి యుండుట. ఈ ప్రయత్నంలో, స్త్రీల యొక్క సామర్ధ్యములందు, ప్రతిభలందు, విశ్వాసమునందు మరియు సమ్మతినందు అధ్యక్షులు యంగ్ గొప్ప నమ్మకమును కలిగియుండెను, మరియు నిర్ధిష్టమైన లౌకిక బాధ్యతలలో వారిని ప్రోత్సాహించెను. నేడు ఉపశమన సమాజపు సహోదరీల యొక్క నిర్ధిష్టమైన బాధ్యతలు తరచు భిన్నంగా ఉన్నప్పటికి, ఆ సూత్రాలలో మార్పులేదు:

1. పనిని ప్రేమించడం నేర్చుకొని, సోమరితనమును విసర్జించండి.
2. స్వయంశక్తి ఆత్మను పొందండి.
3. ఆత్మీయ బలము, ఆరోగ్యము, విద్య, ఉద్యోగము, ద్రవ్యము, ఆహారము మరియు స్వయం సంరక్షక అవసరతల కొరకు వ్యక్తిగత బాధ్యతను అంగీకరించండి.
4. సవాళ్ళను ఎదుర్కొనుటకు విశ్వాసము మరియు ధైర్యము కొరకు ప్రార్ధన చేయండి.
5. సహాయము అవసరమైన ఇతరులను బలపరచండి.[4]

#### వివరణలు

1. See *Handbook 2: Administering the Church* (2010), 6.1.1.
2. Robert D. Hales, "Coming to Ourselves: The Sacrament, the Temple, and Sacrifice in Service," *Liahona* and *Ensign*, May 2012, 34.
3. Robert D. Hales, "Coming to Ourselves," 36.
4. See *Daughters in My Kingdom: The History and Work of Relief Society* (2011), 51.

### *నేనేమి చేయగలను?*

**1.** నేను కావలికాయుచున్న సహోదరీల భౌతిక మరియు ఆత్మీయ అవసరాలకు పరిష్కారాలు కనుగొనుటకు నేనేవిధంగా సహాయపడుచున్నాను?

**2.** సంస్కారమునకు సిద్ధపడుట మరియు సేవచేయుటకు త్యాగం చేయుట ద్వారా నేను ఆత్మీయ స్వయంశక్తిని వృద్ధిచేసుకొనుచున్నానా?

© 2013 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/12. అనువాద ఆమోదము: 6/12.
Translation of *Visiting Teaching Message, August 2013* యొక్క అనువాదము, Telugu. 10669 421